నినాదం
నిఖార్సైన జర్నలిజం

# సాహితీ లహరి





హైదరాబాద్ విశ్వవిద్యాలయంలో వైభవంగా పదవీ విరమణ సభ

గురువుతో అనుభూతులను గతకాల జ్ఞాపకాలను స్మరించుకున్న పూర్వ విద్యార్థులు పరిశోధకులు

## విరమణ పదవికి

# పరిశోధనకు కాదు..

**హైదరాబాద్, (నినాదం):**

హైదరాబాద్ విశ్వవిద్యాలయ తెలుగు శాఖలో సుదీర్ఘ కాలం సేవలందించిన అధ్యాపకులు ఆచార్య దేవారెడ్డి విజయలక్ష్మి గారి పదవీ విరమణ మహోత్సవం గురువారం విశ్వవిద్యాలయ ఆవరణలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రెడ్డి శ్యామల మాట్లాడుతూ విరమణ పదవికే గాని పరిశోధనకు కాదు అని అన్నారు. అనంతరం తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య పిల్లలమర్రి రాములు మాట్లాడుతూ 22 ఏళ్ల కాలం తెలుగు అధ్యాపకులుగా తన విధులను నిర్వర్తించారు. వారు కేవలం పాఠాలు చెప్పే గురువు మాత్రమే కాకుండా, విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపే మార్గదర్శి అని వారు కొనియాడారు. తెలుగు శాఖ పూర్వాధ్యక్షులు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నేర్చుకునే తత్వం ఆమెలో మొదటి నుంచి గమనించానన్నారు. కంప్యూటర్, ఇంటర్నెట్ వంటివి నేర్చుకోవడానికి ఎలాంటి మొహమాటం లేకుండా తెలిసిన సహ అధ్యాపకులను అడిగి తెలుసుకుని ఆ రంగంలో సైతం నైపుణ్యాన్ని సాధించారని అన్నారు. ఆచార్య పమ్మి పవన్ కుమార్ మాట్లాడుతూ ఆమెకు కష్టపడే తత్వం ఉందని తాను, ఆచార్య విజయలక్ష్మి, ఆచార్య తుమ్మల రామకృష్ణ ముగ్గురం కలిసి ఒక ప్రాజెక్టులో కలిసి పని చేశామని పని పట్ల ఆమెకు ఉన్న అంకితభావాన్ని గమనించానని అన్నారు. తెలుగు సాహితీ రంగంలో తనకంటూ ఒక ప్రత్యేక ముద్ర వేసుకున్న ఆమెకు, సహచరఆచార్యులు ఆచార్య విజయ లక్ష్మి గారితో ఉన్న అనుబంధాన్ని పంచుకున్నారు. అనంతరం ఆచార్య దేవారెడ్డి విజయలక్ష్మి మాట్లాడుతూ తనకు చదువుకునే దశలో ఎదురైనటువంటి సవాళ్లను గుర్తు చేసుకున్నారు. ఉద్యోగంలో చేరిన తర్వాత సహ అధ్యాపకులతో ఉన్నటువంటి అనుబంధాన్ని పంచుకున్నారు. ఈ విశ్వవిద్యాలయం నాకు ఒక కుటుంబం లాంటిది. విద్యార్థుల ఎదుగుదలనే నా నిజమైన పురస్కారంగా భావిస్తాను. పదవీ విరమణ అనేది ఒక బాధ్యత నుండి విరామం మాత్రమే, తెలుగు భాషా సేవలో నా ప్రయాణం నిరంతరం కొనసాగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆచార్య ఎం. గోనానాయక్, ఆచార్య పి. వారిజారాణి, ఆచార్య వి. త్రివేణి, ఆచార్య భూక్య తిరుపతి, డా. బాణాల భుజంగరెడ్డి, డా. పి. విజయ కుమార్, డా.బాశెట్టి లత పరిశోధక విద్యార్థులు, విద్యార్థులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.





# గురువు కాదు మా అందరి అమ్మ











హైదరాబాద్ విశ్వవిద్యాలయంలోని సావిత్రిబాయి పూలే ఆడిటోరియంలో పూర్వ విద్యార్థులు ఏర్పాటు చేసిన అపూర్వ పదవీ విరమణ సభకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో పూర్వ విద్యార్థులు, పరిశోధక విద్యార్థులు వచ్చారు. ప్రార్థన గీతంతో జ్యోతి ప్రజ్వలన చేశారు. విజయోత్సవం అభినందన సంచిక, తెలుగు పథం భాషాసాహిత్య పరిశోధక వ్యాసాలు అనే పుస్తకాలను ఆవిష్కరించారు. ఆచార్య విజయలక్ష్మి గారు మాకు కేవలం పాఠాలు చెప్పిన గురువు మాత్రమే కాదు మా అందరి అమ్మ అని ప్రతి ఒక్క విద్యార్థి తమ తమ అనుబంధాన్ని అనుభూతులను భావోద్వేగంతో పంచుకున్నారు. ఆమె పర్యవేక్షణలో పిహెచ్.డి పూర్తి చేసిన పలువురు పరిశోధకులు తమ పరిశోధనా కాలంలో ఆమె అందించిన ప్రోత్సాహాన్ని గుర్తు చేసుకున్నారు. అనంతరం శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రస్తుత పరిశోధక విద్యార్థులు, పూర్వ విద్యార్థులు డా. చల్లా భాగ్యలక్ష్మి, డా. పై స్వరూప రాణి, డా. పై వి. వి. సత్యనారాయణ, డా. శ్రీను కేతావత్, డా. చంద్రయ్య, డా. భారతి, డా. డక్కా ప్రభావతి, డా. కుడతల ఏసుప్రభు, గుంటి రోహిత్ కుమార్, షేక్ ఇమ్రాన్, గేదెల మోహిని, ఎం అప్పన్ రాజ్, నూనె మహేష్, మిలింద్ కుమార్, కోడూరి శ్రీనివాస్, కే. అర్చన బంధువులు, విద్యార్థులు



















